నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 26 అక్టోబర్ 2023 | HYDERABAD | పేజీలు : 16
THURSDAY, OCTOBER 26, 2023 | | PAGES




అల్వాల్ డివిజన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, సునీతారాము యాదవ్, మీనాఉపేందర్ రెడ్డి తదితరులు



సనత్‌నగర్ నియోజకవర్గంలోని రాంగోపాల్ పేట డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

## ప్రతి ఇంటికి ఓటరు స్లిప్‌లు

బీఎల్‌వోల ద్వారా పంపిణీకి ఏర్పాట్లు

రాజకీయ నేతలు పంచితే బీఎల్‌వోలపై చర్యలు

పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతుల ఏర్పాటు

ఓటు హక్కు వినియోగంపై విస్తృత ప్రచారం

ఎస్‌ఎంఎస్‌ల ద్వారా ఓటరుకు సమాచారం

గ్రేటర్ ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ IV

## దసరా బీర్లకు ఎన్నికల కోడ్

15 బీర్లు కొన్నారని కేసు నమోదు IV

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

## ముత్యాలమ్మ గుడిలో ప్రమాణం చేస్తవా?

డబ్బులు తీసుకున్నామన్న ఆరోపణలను ఖండిస్తున్నాం

ప్రజా క్షేత్రంలోనే తాడో పేడో తేల్చుకుందాం

భయపెడితే భయపడం.. ఓట్లతో ప్రజలే తీర్పిస్తారు

లక్ష మెజారిటీతో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపిస్తాం 10

మైనంపల్లికి మహిళా కార్పొరేటర్ల సవాల్

# ఒక్కటే మాట.. గులాబీ బాట

సెంటర్ స్ప్రెడ్‌లో..




బీఆర్ఎస్ అభ్యర్థులకు పెరుగుతున్న మద్దతు

కారు గుర్తుకే ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానాలు

ప్రచారంలో అభ్యర్థులకు జనం నీరాజనం

**ఎన్నికల సమరంలో** బీఆర్ఎస్‌కు ఎదురులేకుండా పోతున్నది. గల్లీ గల్లీని చుట్టి ఒకటికి రెండు సార్లు చుట్టి వస్తున్న గులాబీ అభ్యర్థులకు జనం నీరాజనం పలుకుతున్నారు. అడుగడుగునా డప్పు చప్పుళ్లు, మంగళహారతులతో మహిళలు, బతుకమ్మ, బోనాలతో సాదర స్వాగతాలు పలుకుతున్నారు. పదేండ్ల అభివృద్ధి కండ్ల ముందే ఉన్నదని, మీ బిడ్డను మళ్లీ ఆశీర్వదించాలని కోరుతుండగా.. కాలనీ సంఘాలు, అసోసియేషన్లు, బస్తీ వాసులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకువచ్చి కారు గుర్తుకే ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. మరికొన్ని చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులను ఘనంగా సన్మానిస్తున్నారు. జూబ్లీహిల్స్, ఉప్పల్, సనత్‌నగర్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎక్కువగా తీర్మానాల జాతర నడుస్తోంది. కండ్ల ముందు సంక్షేమం, అభివృద్ధి – ఇంటి ముందు అభ్యర్థి అంటూ ప్రచారం పర్వం సాగుతుండడంతో ఎమ్మెల్యేలకు కాలనీలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల సభ్యులు బ్రహ్మరథం పడుతున్నారు.

– సిటీబ్యూరో, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ)

## ఆధారాలు చూపిస్తే నగదు వాపస్

తనిఖీల్లో పట్టుబడిన సొమ్ము..

గ్రీవెన్స్ కమిటీ ద్వారా చెల్లింపులు

70 మంది దరఖాస్తుదారులకు రూ.2.11 కోట్లు వెనక్కి 11


పెద్దకర్మ



కీ॥శే॥ మజ్జిగ నర్సింహా యాదవ్ గారు

జననం: 23-04-1943 మరణం: 15-10-2023

మీ రూపం మా కళ్ళ ఎదుటనే ఉంది. మీ మాటలు మాకు వినిపిస్తూనే ఉన్నాయి. మీ చెరగని చిరునవ్వుతో మా మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచారు. ఎన్ని తరాలు మారినా.. మీరు చూపిన దారిని మరచిపోము. మీరు మాతో గడిపిన మధుర జ్ఞాపకాలను నిత్యం స్మరించుకుంటూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

మజ్జిగ కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: నేడు తేది: 26-10-2023 గురువారం మ. 12:30 గం.లకు రెడ్‌రోజ్ ఫంక్షన్ హాల్, పబ్లిక్ గార్డెన్ దగ్గర , నాంపల్లి, హైదరాబాద్ నందు పెద్దకర్మ నిర్వహించబడును